క్లుప్తంగా

అగ్నిమాపక శాఖ కార్యాలయం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరెడ్డి

గిద్దలూరు రూరల్: స్థానిక అగ్నిమాపకశాఖ కార్యాలయాన్ని అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. సిబ్బంది వివరాలు, వారికి సంబంధించిన పనిదినాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌పై సత్వరమే స్పందించాలని సూచించారు.

పోలీసుస్టేషన్ ఎదుట విద్యార్థి తల్లిదండ్రుల ఆందోళన

మార్కాపురం: తేలుకాటుతో తమ కుమారుడు మృతి చెందడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మార్కాపురం మండలం నాయుడుపల్లి గ్రామానికి చెందిన రవికిరణ్ తల్లిదండ్రులు, బంధువులు శుక్రవారం సాయంత్రం పట్టణ పోలీస్‌స్టేషన్, సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఈ సంఘటనకు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులే కారణమని వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులతో సీఐ భీమా నాయక్, ఎస్సైలు కోటేశ్వరరావు, వెంకటేశ్వరనాయక్ మాట్లాడుతూ.. లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థులపై శ్రద్ధ చూపాలి



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న పీఓ రవీంద్రరెడ్డి

పుల్లలచెరువు: ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ బి.రవీంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మురికిమళ్ల ఆశ్రమ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలోని రికార్డులు, సిబ్బంది వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులకు అనుగుణంగా బోధన చేయాలన్నారు. విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచేలా చూడాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల వర్క్‌పుస్తకాలు తనిఖీ చేస్తూ ఉపాధ్యాయులు కూడా లెసన్ ప్లాన్స్ తయారు చేసుకోవాలన్నారు.

అధిక దిగుబడులు సాధించాలి

యర్రగొండపాలెం: వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని నరసాయపాలెం, కాశీకుంట తండా, యర్రగొండపాలెం రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కృషి మహోత్సవంలో ఆయన మాట్లాడారు. పత్తి, కంది, మిరప పంటల్లో తెగుళ్లు, పురుగుల ఉధృతిని గమనించి సస్యరక్షణలు పాటించాలని ఆత్మా పీడీ కె.అన్నపూర్ణ సూచించారు. రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు చేసుకుంటే అనేక ఉపయోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. డీఎల్‌డీవో బీవీఎస్ సాయికుమార్, ఏడీఏ కె.నీరజ, హెచ్‌వో ఆదిరెడ్డి, ఏవోలు డి.జవహర్‌లాల్ నాయక్, శైలజారాణి పాల్గొన్నారు.

నవ్వు నాలుగు విధాలుగా మేలు

పొదిలి: నవ్వు నాలుగు విధాలుగా మేలు చేస్తుందని నవ్వుల-పువ్వుల సంఘం సభ్యులు పేర్కొన్నారు. వరల్డ్ స్మైల్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షేక్.మదార్‌వలి మాట్లాడుతూ.. నవ్వడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు గోవిందయ్య, మూసా జాని, బాషా మొహిద్దీన్, జిలానీ, ఖాదర్‌బాష, టీవీ నారాయణ, కరీముల్లా బేగ్, నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బాలాత్రిపుర సుందరీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో చిన్న మస్తాదేవికి ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారికి కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలతో ప్రత్యేక పూజలు చేశారు. త్రిపురాంతకం శ్రీబాలాత్రిపురసుందరీదేవి భక్తులకు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చింది. అమ్మవారికి కుంకుమార్చనలు అర్చకుడు ప్రసాదశర్మ నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం



బేస్తవారిపేట: వైద్య పరీక్షల కోసం వచ్చిన మహిళలు

కంభం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి అన్నారు. స్థానిక కంభం-2 సచివాలయం పరిధిలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ కావ్య, డాక్టర్ పర్వీన్, డాక్టర్ విజయచంద్రశేఖర్, డాక్టర్ పద్మావతి బాయిలు వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రక్త పరీక్షలు, ఈసీజీ, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, ఎంపీటీసీలు ఆనంద్, నాగరాజు, రఫీ, సయ్యద్ సలీం, ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శులు బ్రహ్మయ్య, ఖాదర్ వలి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామాల్లోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ బి.రవీంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉమ్మడివరంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ దాసు, ఎంపీడీవో మరియదాసు, కార్యదర్శి అంజిరెడ్డి, ఎంఎల్‌ఓ వాసు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని తువ్వపాడు గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చిరుకూరి శిలువకుమారి, సచివాలయ కన్వీనర్ మందలపు శ్రీనివాసులరెడ్డి ప్రారంభించారు. ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, ప్రభుత్వ వైద్యాధికారి ఎస్పీ బాలయ్య పర్యవేక్షించారు. 200 మందిని పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యులు నరేంద్ర కుమార్, పృథ్వీరాజ్, సురేఖ, గైనకాలిజిస్టులు, నేత్ర వైద్యుడు పాల్గొని వైద్య సేవలు అందించారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష విప్లవాత్మక కార్యక్రమమని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని దిగువమెట్ట తండాలో శుక్రవారం వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే చేశారు. ఎంపీడీఓ హేమలత, వైద్యాధికారి నాయబ్ రసూల్, డాక్టర్ సుమయా, వైస్ ఎంపీపీ నోబెల్, ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు, సర్పంచి అంజినాయక్, వైఎస్సార్ సీపీ నాయకుడు వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక సర్పంచ్ చిత్తూరి హారిక అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఎంపీడీఓ నాసర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి మోహనరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గుమ్మా యల్లేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దర్శనం నాగయ్య, సరుచూరి శీతారామయ్య, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, షేక్ జబ్బార్ పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని అక్కపల్లెలో జగనన్న సురక్ష మెడికల్ క్యాంపు శుక్రవారం నిర్వహించారు. వైద్య నిపుణులు డాక్టర్ పృథ్వీరాజ్, రాహుల్, రమేష్ బాబు, ఇమ్రాన్, వైష్ణవి, లక్ష్మీల ఆధ్వర్యంలో 215 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ డీవీబీ వరప్రసాద్, ఎంపీడీఓ పార్వతి, పంచాయతీ కార్యదర్శి ఆవులయ్య, పీహెచ్‌సీ అధికారులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశమని మెడికల్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నాయుడుపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. స్పెషలిస్టు డాక్టర్లు రోహిత్ నాయక్, రియానా, చైతన్య తదితరులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు.

తర్లుపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేదలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని సర్పంచ్ మీరయ్య, ఎంపీటీసీ పార్వతీ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మీర్జపేటలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ జెవి సింధూజ, హరీష్‌తో కూడిన స్పెషలిస్టుల వైద్య బృందం 426 మందిని పరీక్షించింది. 22 మందిని మెరుగైన వైద్యం కోసం ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్ నరసింహులు, సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, సర్పంచ్‌లు రామిరెడ్డి, పెద్దమస్తాన్, షాజహాన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: పెద ఉల్లగల్లులో శుక్రవారం సర్పంచ్ జనమాల నాగేంద్రం పిచ్చయ్య పర్యవేక్షించారు. ఎంపీడీఓ హనుమంతరావు, ఎంపీటీసీ గునపాటి వెంకటేశ్వరరెడ్డి, మేడగం వెంకటరమణారెడ్డి, జనమాల పిచ్చయ్య, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి: నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు తూర్పు వెంకటాపురంలో వైద్య శిబిరం పరిశీలించారు. వైద్యులు కేవీ శ్రీనివాసరావు, కిరణ్మయి, రిమ్స్ ప్రత్యేక వైద్యులు శివరామ్, ప్రియాంక, అధికారులు పాల్గొన్నారు.

దొనకొండ: ఆరవల్లిపాడు సచివాలయం పరిధిలోని తెల్లబాడు, నల్లబోతులవారిపాలెంలో తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ వసంతరావునాయక్ పరిశీలించారు. సర్పంచ్‌లు బాపనపల్లి శ్రీను, యామిని బాలిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగార్జున పాల్గొన్నారు.



మార్కాపురం రూరల్: నాయుడుపల్లిలో మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్లు



ఉల్లగల్లులో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



గిద్దలూరు: కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ఉపాధ్యాయులపైనే విద్యార్థుల భవిష్యత్తు

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం టౌన్: విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని వారిని ఉత్తమ పౌరులుగా దిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం రాత్రి స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్లో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న టీచర్లను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కమిషనర్ గిరి కుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓవీ వీరారెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డి జిల్లా కార్యదర్శులు ప్రభాకర్, శ్రీరాములు, నాయకులు వెంకటేశ్వర్లు, పాపయ్య, యలమందారెడ్డి, నాసరయ్య, చంద్రశేఖర్, ఆర్ వెంకటయ్య, కాశిరెడ్డి, అల్లూరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట్రావు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు మౌలాలి, నరసింహారావు, లక్ష్మణ్, రఫీ, రమణారెడ్డి, కోటి మోహన్ తదితరులను సన్మానించారు.



ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేపీ, యూటీఎఫ్ నాయకులు

ఆలయాలకు బూచేపల్లి భారీ విరాళాలు



విరాళం అందజేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: నియోజవర్గంలోని పలు ఆలయాలకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పలు ఆలయాలకు భారీ విరాళాలు అందజేశారు. తిమ్మాయి పాలెం పోలేరమ్మ దేవస్థానానికి రూ. 1 లక్ష రూపాయలు, శామంతపూడి చెన్నమల్లికార్జున స్వామి ఆలయానికి రూ.1,01,116, అబ్బాయి పాలెంలో రామాలయానికి, ముండ్లమూరు మండలంలోని నాయుడు పాలెం ఆలయాలకు లక్ష చొప్పున విరాళంగా అందజేశారు.

ఘనంగా ఉరుసు మహోత్సవం

కొమరోలు: మండలంలోని రాజుపాలెంలో శుక్రవారం హజరత్ సయ్యద్ ఖాజా మొహిద్దీన్ స్వామి ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దర్గాలో స్వాముల వారికి ప్రార్థనలు చేశారు. ఉరుసు మహోత్సవంలో గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు, మనోజ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కామూరి రమణరెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కమిటీ సభ్యులకు నగదు అందజేశారు.

విద్యార్థులకు షూస్ పంపిణీ



విద్యార్థులకు షూస్ ఇస్తున్న ఎంపీడీఓ

పుల్లలచెరువు: గిరిజన గూడెంలో విద్యను అభ్యసిస్తూ రాష్ట్ర స్థాయిలో జరిగే పరుగు పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శుక్రవారం ఎంపీడీవో మరియదాసు తన సొంత నగదు రూ.3 వేలు వెచ్చించి షూస్ అందజేశారు. మండలంలోని గారపెంట గిరిజన గూడెంలోని ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు జిల్లాలో జరిగిన పరుగు పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల గారపెంట గిరిజన ఆశ్రమ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించినప్పుడు ఈ విషయం ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన తన దాతృత్వాన్ని చాటుకుని పేద గిరిజన విద్యార్థులకు సాయం చేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంపీడీవోను అభినందించారు. హెచ్‌ఎం రమణ, సీపీఐ కార్యదర్శి గురునాదం, పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

సబ్సిడీపై వీర్య నాళికలు

పొదిలి: స్థానిక పశు వైద్యశాలలో శుక్రవారం పెయ్యదూడల ఉత్పత్తి పథకంపై పశుపోషకులకు అవగాహన కల్పించారు. డీఎల్‌డీఏ ఈఓ డాక్టర్ కాలేషా, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. కృత్రిమ గర్భధారణకు అవసరమైన లింగ నిర్ధారణ వీర్యాన్ని రెండు పర్యాయాలు గర్భధారణ చేసేందుకు రూ.675 విలువగల కిట్లను సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు. రెండు వీర్య నాళికల ధర రూ.1350 కాగా, సబ్సిడీపై రైతులకు రూ.500కే ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఏడీ డాక్టర్ వేణు, డాక్టర్లు మణిశేఖర్ పాల్గొన్నారు.

ప్రధాని నుంచి ప్రశంస పత్రాలు అందుకున్న విద్యార్థులు

కొమరోలు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ఇంటర్మీడియెట్ 2వ సంవత్సరం విద్యార్థులు భారత ప్రధాని నరేంద్ర మోదీ నుంచి ప్రశంస పత్రాలు అందుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న బి.దినేష్‌కుమార్, ఎం.అంకయ్య, కె.నరేష్, షేక్ హసన్‌బాషా, కె.శ్రీకాంత్ అనే విద్యార్థులు నరేంద్రమోదీ ప్రారంభించిన పరీక్షపే చర్చ కార్యక్రమంలో పాల్గొని మంచి వాక్చాతుర్యం ప్రదర్శించడంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నుంచి ప్రశంస పత్రాలు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నంద్యాల శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

నాటు సారా నిందితుడికి జైలు శిక్ష

దర్శి: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాటు సారా తయారు చేసి విక్రయాలకు పాల్పడుతూ సెబ్ పోలీసులకు పట్టుబడ్డ నిందితుడికి శుక్రవారం దర్శి జె.ఎఫ్.సి.ఎం కోర్టు శిక్ష విధించినట్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ బి. సుందరరామయ్య తెలిపారు. తాళ్లూరు మండలం తూర్పు గంగవరం గ్రామానికి చెందిన నాగులూరి శ్రీను కు న్యాయమూర్తి శిక్షను ఖరారు చేశారు.

ఏపీజీబీలో రూ.44 వేల కోట్లతో లావాదేవీలు

మార్కాపురం: కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని చైర్మన్ రాకేష్ కశ్యప్ పేర్కొన్నారు. 10 జిల్లాల్లో 551 శాఖల నుంచి రూ.44 వేల కోట్లతో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శుక్రవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో లబ్ధిదారులకు రూ.6.68 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూనే ఇతర రంగాల్లో వారికి కూడా రుణాలు అందిస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళలకు పంట రుణాలు కూడా అందిస్తున్నామన్నారు. గతంలో వ్యక్తిగత రుణం రూ.2 లక్షలు మాత్రమే ఇచ్చామని, వ్యాపార లావాదేవీలను పరిశీలించి రూ.50 లక్షల వరకు ఇస్తున్నట్లు చెప్పారు. ఖాతాదారుల పిల్లల విద్యాభివృద్ధికి రూ.7.50 లక్షల వరకు హామీ లేకుండానే విద్యా రుణం ఇస్తున్నట్లు తెలిపారు రీజినల్ మేనేజర్ ఇ. శ్రీనివాసప్రసాద్, బ్రాంచ్ మేనేజర్లు ప్రసాద్, సురేష్‌కుమార్‌రెడ్డి, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లను త్వరగా పూర్తిచేయాలి



జగనన్న గృహాలను పరిశీలిస్తున్న అధికారులు

పుల్లలచెరువు: మండలంలోని వివిధ గ్రామాల జగనన్న కాలనీల్లో నిర్మాణంలో ఉన్న గృహాలను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి సాయికుమార్ కోరారు. శుక్రవారం హౌసింగ్ డే సందర్భంగా వెంకటరెడ్డిపల్లిలోని జగనన్న లేఔట్‌ను ఆయన తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అవసరమైన వారికి బిల్లులు వెంటనే చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. రోజూ సచివాలయ సిబ్బంది గృహనిర్మాణాలను తనిఖీ చేస్తూ పురోగతి చూపాలన్నారు. హౌసింగ్ అధికారులు కూడా అశ్రద్ధ చేయకుండా గృహాలు పూర్తి చేసుకుంటున్న వారికి బిల్లులు సకాలంలో అందేలా చూడాలన్నారు. ఈయన వెంట ఎంపీడీవో మరియదాసు, ఏఈ జాన్‌సుందర్, ఏపీఎం వెంకటయ్య పాల్గొన్నారు.

పేదలకు వైఎస్సార్ బీమా వరం



మృతుడి భార్యకు నగదు అందజేస్తున్న సర్పంచ్ రమేష్

పెద్దారవీడు: పేదలకు వైఎస్సార్ బీమా పథకం వరం లాంటిదని సర్పంచ్ గుద్దెపోగు రమేష్ అన్నారు. మండలంలో సుంకేసులలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పిక్కిలి మస్తాన్ భార్య నాగసుబ్బమ్మకు వైఎస్సార్ బీమా పథకం ద్వారా రూ.10 వేలు శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, మెరుగైన వైద్యం కోసం దాదాపు 3 వేల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారని కొనియాడారు. మిగిలిన డబ్బులు మృతుడి భార్య బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కొర్ర శ్రీనునాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు కోటకొండ యలమంద, లక్ష్మణనాయక్, బోగం వెంకటేశ్వర్లు, సతానియేలు, దేవయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

- క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి
- వైఎస్సార్ సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మార్కాపురం పట్టణ కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు, కోఆప్షన్ సభ్యులు, వార్డు అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లతో వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమంపై పట్టణ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. గత సార్వత్రిక ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం సిఫార్సులు, కుల, మత, రాజకీయ బేధాలు చూసి పథకాలు ఇచ్చేదని, జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికమని వివరించారు. జగనన్న చేసిన మేలును ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టి.బాలసుబ్బారావుతో పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

చిన్నారులతో ఎమ్మెల్యే మాటామంతీ

కొనకనమిట్ల: 'హాయ్ పిల్లలూ ఎలా ఉన్నారు. అంతా హ్యాపీనా?' అంటూ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పాఠశాల విద్యార్థులతో కాసేపు సరదాగా గడిపారు. శుక్రవారం పొదిలి వెళ్తున్న ఆయన మార్గమధ్యంలో నాగంపల్లి యూపీ పాఠశాలను సందర్శించారు. నాడు-నేడు కింద నిర్మిస్తున్న అదనపు గదులను పరిశీలించారు. పాఠశాలలో వసతుల గురించి విద్యార్థులను ఆరాతీశారు. బాగా చదుకుని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరనాయక్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కసిబిసి వెలుగొండరాయుడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పద్మ, మోహన్, విద్యార్థులు ఎమ్మెల్యే కేపీని ఘనంగా సన్మానించారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, సర్పంచ్ తాతిరెడ్డి చినవెంకటరెడ్డి, ఎంపీటీసీ కె.వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ తాతిరెడ్డి పెదవెంకటరెడ్డి ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



రికార్డులు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్



బేస్తవారిపేటలో..

గిద్దలూరు రూరల్: ప్రజల నుంచి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించే దిశగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్పందనంలో వస్తున్న అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను బాధ్యతగా స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రభుత్వం కొత్తగా అసైన్‌మెంట్ పొలాలకు రిజిస్టర్ హక్కు కల్పించేందుకు తీసుకున్న నిర్ణయానికి గిద్దలూరు మండలంలో 8 గ్రామాలను గుర్తించారు. ఆయా గ్రామాలకు సంబంధించిన 134 మంది రైతులకు చెందిన అసైన్‌మెంట్ పొలాల రికార్డులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డుల పని తీరు సక్రమంగా నిర్వహించిన తహశీల్దార్ డి.సీతారామయ్యను ప్రశంసించారు. ఆయన వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ ఉన్నారు.

అసైన్‌మెంట్ భూములను తనిఖీ చేసిన జేసీ

బేస్తవారిపేట: మండలంలోని డీకే పురంలో 2003 సంవత్సరంలోపు అసైన్‌మెంట్ పట్టాలు పొంది, పట్టాలు పొందిన వారే సాగులో ఉన్నారా లేదా అని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌లు శుక్రవారం తనిఖీ చేశారు. రెవెన్యూ అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేసిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సాగు చేస్తున్న వారి వివరాలు సేకరించారు. తహసీల్దార్ డీవీబీ వరకుమార్, వీఆర్వో పాల్గొన్నారు.

రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా వేయాలి

పెద్దారవీడు: పంట నమోదు చేయించుకున్న రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా వేయాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్. శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని గొబ్బూరు రైతు భరోసా కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. మండలం పరిధిలో ఎంత మంది రైతులు సాగు చేసిన పంటలు నమోదు చేశారని, ఈకేవైసీ ఎంత మంది చేయించుకోవాలని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పంట నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో ఇంకా ఏవరైనా పంట నమోదు చేయించుకుని ఈకేవైసీ వేయని రైతులు సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 8వ తేదీ లోపు వేసిన రైతులను అర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు. మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు సీహెచ్ రమాదేవి, వ్యవసాయాధికారి కె.బుజ్జిబాయి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు

9 వరకు ఈ-క్రాప్ నమోదు గడువు

తర్లుపాడు: పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ నెల 9వ తేదీలోగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని డీఏఓ రవికుమార్ సూచించారు. శుక్రవారం తర్లుపాడులో ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను ఏడీఏ రమాదేవితో కలిసి పరిశీలించారు. రబీలో శనగ నాటే రైతులకు 40 శాతం సబ్సిడీపై ఎకరాకు 40 కేజీల విత్తనాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఓ వెంకటేశ్వర్లు, వీఏఏ బాషా, రైతులు పాల్గొన్నారు.